# విరహ వేదన

రచన:
శ్రీ జక్కా రామచంద్ర

క్రిలసి బ్రతకాలని, కలసి తిరగాలని కలలు గన్నాను. కల లన్నియు ఎప్పటికయినా ఫలిస్తాయేమోనని ఎదురు చూశాను. ఏ ఒక్క కల కూడా నాకేమియు అందించకనే కాలముతో చేతులు కలిపాడు.

కాలమే కాటేసి కర్కోటక విషంగా మారినప్పుడు కలలు పండి కన్నీటి ధారలను ఆపగలవా?

అనంత విశాల వాహినిలో తేలిపోయే విహంగముల నన్ను ఎగిరించి ఎగతోతగా ఎగ బ్రాకి రాగలవా?

సాగర కెరటాలపై తేలి వెళ్ళే జీవన పూలతేరులో నను కూర్చుండబెట్టి మధుతాను రాగాల ప్రేమ పూర్ణముతో నను పరిపూర్ణునిగా పరిగణింపగలవా? ముద్దబంతి పువ్వుల ముద్దు మురిపాల నవ్వులపందిరి వేసి మెత్త మెత్తని పెద వులతో, మత్తుని ఆస్వాదించే తుమ్మెదతో నను సరి తూచి మకరంధ మణిభూషునిగా చేయగలవా? అహ ర్నిశలు ఆనందముతో అలరారే పావన బృందావనిలో పిలిచే పిల్లనగ్రోవి పిలుపు ఎప్పుడూ నా వీణుల విందునకు ఎదురేగి వచ్చునట్లుగా చేసి చూపించగలవా?

జీవన మాధుర్యమునే మట్టిపాలు చేసిన నా ఒట్టి భ్రమ లకు చిట్టెడు అమృతముతో మట్టి మాణిక్యముగా మలచ గలవా! అది నా భ్రమ. నా భ్రమలు నిజతత్వాలు పొందే యోగాలింక లేనే లేవు. లేవు....లేవు. ఆ ఛాయలేవీ లేవు. లేని దాని కోసం రేయంతా వెతకి చూసినా కటిక చీకటి తప్ప కంటికి అగుపించేవి శూన్యం. అది శూన్యమని ఊరకుండ గలవా? ఊరకుండి జీవించ గలవా?

గావ గంధముతో జీవితాన్ని ఘనసీయంగా తీర్చి దిద్దే కరుణదేవత నా కంటి ముందు లేనప్పుడు ఒంటి వాహనా లెందుకు?

వాయు వీచిక లెందుకు? పంచభక్ష్య పరమాన్నములు, పట్టు మంచముల. పాడి పంటల పూలతేరు లెందుకు?

జన్మమిచ్చి జగతికి నను బంపిన జననీ జనకులెందుకు? చీము, రక్తం పంచుకున్న చిన్నారి చెల్లెంద్రెందుకు, చీకటి వెలుగుల బ్రతుకు నాకెందుకు?

కోరిన కోరిక కొంగుబట్టి లాగక కోటి జపముల మేటి దేవతగా పూజింపబడిన మల్లిక లేదిక....ఇంక రాధిక.

అదొక చల్లని వెన్నెల రాత్రి. ఊరి పిల్లలందరూ ఉప్పెర పెట్టాటలు ఆడుకునే సమయం. ఆడుతూ నే నుండగా నా చూపులకు మెరిసింది మెరుపుల పొంగులో నా మల్లిక. జాబిలి వెలుగు కూడా సిగ్గుతో తల వంచుకుంది నా మల్లిక అందం చూసి. అంటే అంతటి అందాల రాశి. అపరూప లావణ్యవతి. ఆ సమయంలో మల్లిక అటుగా రావడం నాకొక వింత! ఆశ్చర్యం! అందులో భయం! మల్లిక కోట్లకు పడగలెత్తిన జమీందారు వెంకయ్యగారి ఒక్కగా నొక్క గారాల బిడ్డ. బయటి ప్రపంచంలో అడుగుపెట్టని మల్లిక ఒంటరిగా అగుపడడంతో నాలో నేనే తర్కించుకున్నాను. మల్లిక నా ప్రేమకు హరివిల్లు. నా పట్ల మల్లికకున్న ప్రేమానురాగం ఆమె చూపుల ఒర వదిలో గుర్తించ గలిగాను. మా ఇంటి ప్రక్కనే వారిల్లు. కిటికీ తలుపులు తెరచుకుంటే ఇద్దరిమధ్య రెండు గజాల దూరం. మా చూపులే మాకు మాటలు, పాటలు, ప్రణ యాలు. పలుకరించినది లేదు. పలుకరించుకున్నది లేదు. కట్టు దిట్టమైన పద్ధతిలో పెరిగిన మల్లికతో కలయిక ఒక కలగానే మిగిలి పోయింది.

అలాంటి మల్లిక అటుగా రావడంతో ఆమె వైపుగా వెళ్ళాలని ఆటలో పట్టుబడి వెలుపలికి వచ్చాను. మెల్లిగా వెలుపలికి వచ్చాను. మల్లిక సైగలతో ఇంటి గేటు వద్దకు తీసుకెళ్ళింది. అంత సమయానికే గూర్ఖా గొరకలు పెట్టు కున్నాడు. గేటు తెరచి లోపల రమ్మని తల వూపింది. నా ఒళ్ళు జలదరించింది. చమటలతో నీటి మయమయింది. చుట్టుప్రక్కల కలయ చూశాను. నాలో నేనే నిర్ఘాంత పోయాను. ఇంటి గడప దాటని, తండ్రి మాటకు ఎదు రివ్వడమే మహా తప్పని భావించుకొన్న మల్లికయేనా ఈ మల్లిక?

పర పురుషుల గాలి తాకిడికైనా అమంగళం గాని అప రూప సౌందర్య రాశియేనా, ఈ రూపసి? మూగ సైగల తోనే బండ లాంటి నా హృదయాన్ని కరిగించిన కమనీయ రూపలావణ్య శిఖామణి స్వాగతానికి ఆనందంతో అడుగు ముందుకేశాను. తన గదికి తీసుకెళ్ళింది. నేనంటే మీకున్న అభిప్రాయమేమని సూటిగా అడిగింది. ఆ మాటతో ఏ మాట చెప్పాలో దిక్కు తోచలేదు. మీరంటే....అం.... అంటే....అంటూ ఆగి పోయాను. ఊఁ చెప్పండి.

మీ రంటే....అని నన్ను ఇబ్బందిలో యిరికించింది. మీ రంటే నాకున్న అభిప్రాయం చెప్పేముందు, నేనంటే మీ కున్న అభిప్రాయమేమని అడిగాను.

ఇంతవరకు మీపై నాకున్న అభిప్రాయాన్ని తెలుసుకోలేని మన మూడేళ్ళ మూగ ప్రేమకు నిదర్శన మేముండండి. మనసులోని మాట మనసు దాటి బయటి ప్రపంచాన్ని పలుకరించినప్పుడే ప్రపంచం దాన్ని గుర్తించేది. ఆ విధంగా జరుగని నాడు ప్రపంచానికి, మనిషికి మధ్య ఎలాంటి సంబంధముండదనే విషయం మీకు తెలియదంటే మీ అమాయకత్వానికి వేయి జోహార్లండి ...వేయి జోహార్లంటూ కన్నీటితో కరిగింది. ఆ కంటిలోని ప్రేమ తపన, జల ప్రవాహము, స్వచ్ఛంద ప్రేమ గంధముతో నిర్మింపబడిన ప్రేమమందిరమును పవిత్రము చేసింది. 'మల్లికా!' అంటూ చిరునవ్వుతో మొగమెత్తి పిలిచాను. ఆ కళ్ళలోని కాంతిపుంజము లొక్కసారి వేయి మణుల కాంతితో వెలిగాయి.

నీలో నాపైన ఇంతటి అనురాగముందని నాకే తెలియదు. దాని విలువ ఏమిటో తెలుసుకోవడానికే నేనింత వరకు అమాయకుడిగా ప్రవర్తించాను. అమాయకుడను కాను మల్లికా! నీ అంతరంగమందున వెలసిన అసాధ్యదను.

ప్రేమదేవతను పరిపూర్ణమైన మనస్సుతో పూజించే మహత్తరమైనటువంటి మనస్సు కలవాడను. మనసే మనిషికి ముఖ్యం. కావాలనుకున్నా - కాకూడదనుకున్నా, కలవాలనుకున్నా - కలవకూడదనుకున్నా, పన్నీటి పొదులకు - కన్నీటి ధారలకు ఆధారభూతమైనటువంటిది మనస్సు ఒక్కటే. అలాంటి మనస్సును నీకెప్పుడో యిచ్చేశాను. నా మనిషి నీవేనని గుర్తించాను. ఆ గుర్తింపులో ఆరాధించాను, ఆనందించాను. అయినా నీకున్న కట్టుదిట్టములైనటువంటి బంధనాలను త్రుంచి లోవల అడుగు పెట్టి నీవు నా దానివని చెప్పుకునే ధైర్యం నాకు లేక ఇన్నాళ్లూ ఎదురు చూశాను. ఎదురు చూపుల లేఖలను చదివి నీకోసం వచ్చిన సంబంధాలన్నింటినీ కాదని, రేయి పగలు నా కోసం జీవించిన నిన్ను నా బాహు బంధాలలో పదిలంగా దాచుకుంటానంటూ ఆమెను కౌగలించుకున్నాను ఆనందంతో.

మన జీవితాలు ముడి పడాలన్నా, మన జీవితాలు విడిపోవాలన్నా ఇదే మొదటిరాత్రి ఇదే చివరిరాత్రి. ఆశలు ఆకాం



★

"కరాటే మొనగాడు"

చిత్రంలో

నళిని

★

USE ALWAYS............

Ramu®
VESTS

4964-80
ISI
FINE

Noble®
KNIT-WEAR

Mfrs

Phone : 22012

Ramu Hosieries : : Lakshminagar-TIRUPUR-638 602.

శలు ఈడేరాలంటే మనమిద్దరం వెళ్ళిపోవాలన్న మాటతో వెత్తిన పిడుగుల వర్షం కురిసినది. పెళ్ళిళ్ళు కాబోయే చెల్లెంద్రు, మంచి చదువులు చదివించాలనుకున్న తమ్ముళ్లా అమ్మా, నాన్న లొక్కసారి కన్నుల ముందు కదలినారు. నేనెంత చెప్పి వొప్పించినా మల్లిక వినలేదు.

విషమో, అమృతమో....ఏదో ఒక్కటి నిర్ణయం కావాలి. ఈ రాత్రి అంటూ మొండిగా తల బాదుకుంది. నా సుఖ సంతోషాలకై ఇంత మందిని బాధించడం యిష్టం లేక పోయింది. ప్రేమ అంటే పడి చచ్చే నాకు ప్రేమంటే విరక్తి కలిగింది. అక్కడ నిలువలేక సరాసరి ఇంటికి వెళ్ళి పడుకున్నాను. నిద్ర పట్టలేదు. దిక్కు తోచలేదు. మా నాన్నగారికి త్రాగడం అలవాటు. ఆతనికోసం తెచ్చుకోబడిన మ్యాకీడోల్ విస్కీతో నిండిన బాటలు కనిపించింది. సరాసరి తాగి వేశాను. తెల్లవారింది. మల్లిక మాయమయ్యింది. ప్రతి అంగుళం ఆ ప్రాంతాన్ని గాలించినాను. ఎక్కడా మల్లిక మాట లేదు. వారి అమ్మా నాన్నలు వచ్చేశారు. పనిమనిషి అంతా వివరించింది, మల్లిక మాయం ఊరంతా ప్రాకి పోయింది. మాయం చేసిన నేరస్థుడిగా నన్ను పోలీసులు లాకప్పులో బంధించినారు.

మల్లిక చావలేదు. ఎక్కడో ఒకచోట బ్రతికే ఉంటుంది. ప్రయత్నం జరిపితే మల్లికను కలుసుకోగలనని నా అంతరాత్మ చెపుతూ వుంది. పరువు-ప్రతిష్టలు మంట కలిపానని కన్న తల్లిదండ్రులు నన్ను శూలములతో చెక్కినారు. సంఘములో నా చెల్లెంద్రులు, తమ్ముళ్ళకు తగిన గౌరవం గంగలో కలిసి పోయిందనే బాధ నాలో పౌరుషాన్ని ప్రోగు చేసింది. మల్లికను కనుగొని, ఆమెను పెళ్ళాడి సంఘంలో అందరి ఎదుట సగౌరవముగా నిలబడాలని నిర్ణయించుకున్నాను. చట్టం నాకు న్యాయం చేసిపెట్టదు. నేను నిర్దోషినని నిరూపించదు. డబ్బుకు లోకం దాసోహం. ఆ సామెత గుర్తుకొచ్చింది. ఆ రాత్రి జైలునుండి తప్పించుకున్నాను. జైలు యూనిఫారం నన్ను మళ్ళీ జైలుకు పంపగలదని, ఆ బట్టల మార్పు కోసం ఎన్నో విధాల ఆలోచించాను. ఇంతలో గాడిద కూత విన్న తక్షణం చాకలి రేవుకు చేరుకున్నాను. అక్కడ స్నానం చేసి, చాకలివాణ్ణి సరదా చేసుకొని, ఒక జత బట్టలు సంపాదించుకొని మల్లిక కోసం అన్వేషణ జరుపుతూ వెళ్ళుతున్నాను. ఈ అన్వేషణలో మల్లిక కోసం నేను చేసిన త్యాగం, నా కోసం మల్లిక చేసిన త్యాగం ఏదో ఒకరోజు ఒకటిగా చేరక ఉండవు. అంతవరకూ నా కళ్ళకు నిద్దుర లేదు. నెమ్మది లేదు. మార్గము లేదు. ఆత్మకు శాంతి లేదు.

---

''కథాంజలి''లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితం. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులు కాదు. -సంపాదకుడు.